epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 71 | మంగళవారం | 16.07.2024




# అర్హులందరికీ రైతు భరోసా

- అందుకే రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాలు
- వరంగల్ సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు



రాష్ట్రంలో అర్హులైన రైతులందరికీ రైతు భరోసా పథకాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం రైతుల అభిప్రాయాలను సేకరిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రైతు భరోసా పథకం విధివిధానాలపై ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం నిర్వహించగా డిప్యూటీ సీఎంతో పాటు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క హాజరయ్యారు.

2లో



3

## మొక్కలతోనే మానవ మనుగడ

- ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి
- పర్యాటకులను ఆకర్షించే విధంగా ఏకో టూరిజం అభివృద్ధి చేస్తాం
- మంత్రి సీతక్క

## ఆన్‌లైన్ బెట్టింగ్‌లతో యువకుడి బలి

- బెట్టింగ్‌లతో రూ.20 లక్షలు పోగొట్టుకున్న వైనం
- మనస్తాపంతో రైలు కింద పడి ఆత్మహత్య
- మృతుడు రైల్వేలో గేట్ మెన్ ఉద్యోగి



3

General News




# అర్హులందరికీ రైతు భరోసా

- **అందుకే రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాలు**
- **వరంగల్ సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
- **హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు**

**హనుమకొండ, మన చౌరాస్తా :** రాష్ట్రంలో అర్హులైన రైతులందరికీ రైతు భరోసా పథకాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం రైతుల అభిప్రాయాలను సేకరిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రైతు భరోసా పథకం విధివిధానాలపై ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం నిర్వహించగా డిప్యూటీ సీఎంతో పాటు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్, పలువురు ఎమ్మెల్యేలు, తదితరులు హాజరయ్యారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు హామీలను ప్రకటించామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హామీలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. వరంగల్ లో నిర్వహించిన సమావేశంలో రాహుల్ గాంధీ రైతులకు పలు గ్యారెంటీలను ప్రకటించారని అన్నారు. మహిళలకు సంబంధించి ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. సబ్సిడీ గ్యాస్ సిలిండర్లకు సంబంధించి చర్యలు మొదలుపెట్టామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని అమలు చేస్తున్నామన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించనున్నట్లు పేర్కొన్నారు. సాగు కోసం రైతులకు ఒక దఫా పంట సాయాన్ని చెల్లించామని తెలిపారు. రాష్ట్రంలోని రైతులందరి అభిప్రాయాల మేరకు ప్రజా ప్రభుత్వం రైతు భరోసా పై నిర్ణయం తీసుకుంటుందన్నారు. కేబినెట్ సబ్ కమిటీ రైతుల అభిప్రాయాలను రాష్ట్ర వ్యాప్తంగా తీసుకుంటుందని, రైతుల అభిప్రాయాల మేరకు శాసనసభలో అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో చర్చించి రైతు భరోసా కోసం తీర్మానం చేయనున్నట్లు చెప్పారు. రైతులకు పంట సాయం కోసం ప్రభుత్వం అందించే ప్రతి పైసా ఎక్కడ కూడా దుర్వినియోగం కాకూడదనే రైతులు, రైతు సంఘాలు, ప్రజా ప్రతినిధులు అభిప్రాయాలను ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమావేశాల్లో సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కట్టే పన్ను లతో ప్రజల సంక్షేమం కోసం పథకాలను అందిస్తున్నామని అన్నారు. రైతు భరోసా విషయంలో ప్రజల అభిప్రాయమే జీవోగా రాబోతుందన్నారు. సమావేశాల్లో ప్రతి రైతు చెప్పిన విషయాన్ని పరిగణనలోకి తీసుకొని వాటిపై చర్చిస్తామన్నారు.



## రైతు భరోసాపై దుష్ప్రచారం

- **ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

పేదోడి రాజ్యం రావాలని, మంచి ప్రభుత్వం కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకున్నారని, అందుకు తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడే నాటికే 7 లక్షల కోట్ల అప్పు భారం తమకు అప్పగించారన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమాలను తమ ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రైతులను, నిరుద్యోగులను రెచ్చగొట్టే ప్రయత్నం ప్రధాన ప్రతిపక్షం చేస్తుందన్నారు. ఇన్కమ్ టాక్స్, పాన్ కార్డ్ ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వరని చేస్తున్న దుష్ప్రచారం సరికాదన్నారు. రైతులకు సంక్షేమం విషయంలో తమ ప్రభుత్వం వెనకడుగు వేయదని, రైతుల నిర్ణయాలే ప్రభుత్వ ప్రాధాన్యం అంశాలుగా పరిగణిస్తామన్నారు.

## పలువురి సూచనలు

రైతు భరోసా ఉమ్మడి వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన పలువురు రైతులు, యువ రైతులు, ప్రొఫెసర్లు, వైద్యులు రైతు భరోసా కు సంబంధించి పలు సూచనలు చేశారు. సమావేశంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం శ్రీహరి, దొంతి మాధవ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కె.ఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, డాక్టర్ మురళి నాయక్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర ఆయిల్ సీడ్స్ అండ్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, రిజ్వాన్ భాషా షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, దివాకర, ఉమ్మడి జిల్లా రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## నష్టపోయిన వారికి పరిహారం

- **వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



ఆరు నెలల కింద తమ ప్రభుత్వం ఏర్పడిందని, తెలంగాణలో అత్యంత ప్రాధాన్యం కలిగిన వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాలని సోనియా గాంధీ, రాహుల్ గాంధీల సూచనల మేరకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టులో అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం విధివిధానాల రూపకల్పన జరుగుతుందన్నారు. రైతుల ఖాతాల్లో 7,562 కోట్ల రూపాయలను ప్రభుత్వం జమ చేసిందన్నారు. రైతుబంధు లో జరిగిన అనేక అవకతవకలు రైతు భరోసా విషయంలో జరగకూడదనే ఉద్దేశంతోనే రైతుల అభిప్రాయాలను తీసుకొనేందుకు సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పంట నష్టం జరిగితే ఎలాంటి పరిహారం రాకపోయేదని అన్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంట నష్టపోతే బీమా ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు.

## రైతు బంధులో లోపాలు

- **పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క**



గత ప్రభుత్వం రైతు బంధు పేరుతో అందించిన పథకంలో లోపాలు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. నిజమైన రైతులు, కష్టపడే రైతులకు రైతుబంధుతో అన్యాయం జరుగుతుందన్నారు. పేరుకే పెట్టుబడి పథకం అయినా నిజమైన రైతులకు అందలేదన్నారు. అసలైన రైతులకు రైతు భరోసా అందించాలని తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతు భరోసా విషయంలో రైతుల అభిప్రాయం అనేది ఎంతో ముఖ్యమన్నారు. అందుకే జిల్లాల వారీగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి రైతుల అభిప్రాయాలను తీసుకొని ఒక మంచి నిర్ణయంతో మంచి పాలసీని తీసుకురానున్నట్లు తెలిపారు.

## ప్రజాధనం దుర్వినియోగం

- **దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



అర్హులైన రైతులకు రైతు భరోసాను ఇవ్వాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గత ప్రభుత్వ ముఖ్యమంత్రికి రైతు బంధు విషయంలో కటాఫ్ పెట్టుకోవాలని తాను చెప్పానని, తాను చెప్పిన విషయాన్ని వినకపోగా మిగిలిన 20 శాతం మంది రైతులకు కూడా రైతు బంధు వర్తింపజేయడంతో ప్రజాధనం దుర్వినియోగం అయిందన్నారు. ఇందిరా గాంధీ నిరుపేదలకు అందించిన భూములను ధరణి పోర్టల్ రాకతో అన్యాయం జరిగిందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణతోనే న్యాయం జరుగుతుందని, రైతు బాగుంటేనే ప్రభుత్వం బాగుంటుందని అన్నారు. పంటలకు బీమా ఎలా చేస్తున్నామో అదే విధంగా పశువులకు కూడా బీమాను వర్తింప చేస్తే బాగుంటుందన్నారు. గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి రైతులకు మేలు చేసేందుకు రైతు భరోసా పథకాన్ని తీసుకువస్తున్నారన్నారు.

Local News



# మొక్కలతోనే మానవ మనుగడ

- ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి
- పర్యాటకులను ఆకర్షించే విధంగా ఏకో టూరిజం అభివృద్ధి చేస్తాం
- పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క

**ములుగు, మన చౌరాస్తా :** మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. జిల్లా వ్యాప్తంగా 13 లక్షల 45 వేల మొక్కలు నాటే లక్ష్యం నిర్ణయించారని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజలను భాగస్వామ్యులను చేసి దానిని పూర్తి చేయాలని సూచించారు. సోమవారం ములుగు మండలంలోని ఇంచర్ల ఎర్ర గట్టమ్మ వద్ద 63 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న గట్టమ్మ ఏకో పార్క్‌లో నిర్వహించిన వన మహోత్సవనంలో జిల్లా కలెక్టర్ దివాకర, ఎస్పీ షభరీష్, సీసీఎఫ్ ప్రభాకర్ ఐఎఫ్ఎస్‌లతో కలిసి మంత్రి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మొక్కులు నాటాలని కోరారు. నాటిన మొక్కలకు ట్రీ గార్డ్ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

**మొక్కతో మొక్కులు..**

మేడారం ప్రాంతంలో వనదేవత దర్శనం కోసం అనేకమంది



భక్తులు వస్తున్నారని, దీంతో అటవీ విస్తీర్ణాన్ని కోల్పోయే ప్రమాదం ఉంటుందని, ఇక్కడికి వచ్చే భక్తులు 'మొక్కతో మొక్కులు చెల్లించాలి..' అని నినదాన్ని తీసుకెళ్తామని మంత్రి పేర్కొన్నారు. ఎస్పీ షభరీష్ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయిలో నమోదయ్యాయని, ఉష్ణోగ్రతలు తగ్గించడానికి అడువుల పెంపకం ఒకటే మార్గమని అన్నారు. అనంతరం జిల్లాలో వనమహోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసాపత్రాలను, షీల్డ్‌లను మంత్రి అందచేశారు. కార్యక్రమంలో ఓఎస్డీ మహేష్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ బెట్టింగ్‌కు మరో యువకుడు బలి

**రైలు కింద పడి బలవన్మరణం**

**రఘునాథపల్లిలో విషాదఛాయలు**

**జనగామ, మన చౌరాస్తా :** ఆన్‌లైన్ బెట్టింగ్‌కు మరో యువకుడి ప్రాణాలు తీసింది. ఆర్థికంగా నష్టపోయిన యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన జనగామ జిల్లాలో జరిగింది. జిల్లాలోని రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన దేవర రాజు (38) నిడిగొండ రైల్వే గేట్ వద్ద గేట్ మెయిన్ గా ఉద్యోగం చేస్తున్నాడు. ఆన్‌లైన్లో గేమ్స్ ఆడుతూ రూ.20 లక్షలు పోగొట్టుకున్నాడు. దీంతో ఏం చేయాలోతోచక రఘునాథపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. దీంతో రఘునాథపల్లిలో యువకుడి మృతితో విషాదఛాయలు అలుముకున్నాయి. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. గతంలో రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన మురళి, ఎల్లారెడ్డిగూడెం గ్రామం చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి కూడా ఆన్‌లైన్ గేమ్స్‌కు బలియ్యారు.



# లయన్స్ క్లబ్ సూర్య ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**జనగామ, మన చౌరాస్తా :** లయన్స్ క్లబ్ జనగామ సూర్య ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కుందూరు వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా జనగామ మండలం చిటకోడూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్ట్స్, బ్యాడ్జీలు పంపిణీ చేశారు. అలాగే కళ్లెం రోడ్ మార్కెండేయ దేవస్థానం దగ్గర హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం శ్రీహర్షనగర్ కాలనీలో అన్నదానం చేశారు. కార్యక్రమంకు ముఖ్య అతిధులు రీజినల్ చైర్ పర్సన్ లయన్ రవీందర్ రెడ్డి, అధ్యక్షుడు లయన్ నల్ల యాదగిరి, సెక్రటరీ లయన్ ఏళ్ల సతీష్, ట్రెజరర్ లయన్ బెజ్జం రమేష్ పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం

**జనగామ, మన చౌరాస్తా :** హనుమకొండ పర్యాటనకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఘన స్వాగతం పలికారు. రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయాల సేకరణ నేపథ్యంలో హన్మకొండలోని సమీకృత కలెక్టరేట్ లో ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చీఫ్ గెస్ట్‌గా హాజరయ్యారు.



# అన్వేశ్‌రెడ్డిని కలసిన జనగామ కాంగ్రెస్ నాయకులు

**హైదరాబాద్, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గా బ్యాధ్యతలు చేపట్టిన సుంకటి అన్వేష్‌రెడ్డిని జనగామ నేతలు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జనగామ జిల్లా కిసాన్ సెల్ మాజీ అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వెళ్లి శాలువాలతో సత్కరించి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



# దేవాలయ భూములు రక్షించండి

**జనగామ, మన చౌరాస్తా :** స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 641లో ఉన్న తిరుమలనాథ స్వామి దేవాలయ భూమి పరిరక్షించాలని హిందూ సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు నల్లగొండ ఎండోమెంట్ కమిషనర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. దేవాలయ భూమిని అక్రమంగా అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న కలకోట రంగాచారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దేవాలయ భూమిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సర్వే చేయించి హద్దులు పాతించాలని, దేవాలయ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాలు తొలగించాలని, లేదంటే టేండర్ పిలిచి వేలం నిర్వహించి అక్రమ నిర్మాణాలపై సుంఖం విదించాలని డిమాండ్ చేశారు. లేకుంటే విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రకండ అధ్యక్షుడు కూరోజు సదానంద చారి, వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు అందే వేణు, బజరంగ్ దళ్ జిల్లా కోకన్వీనర్ అరవింద్, కుంబం కుమారస్వామి, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్, హిందూ సంఘాల నాయకులు ముక్క స్వామి పాల్గొన్నారు.



## చీరకట్టులో శ్రీలీల

# వయ్యారాలు

మన చౌరాస్తా, సినిమా : మెగా అది అదే.. ఇది ఇదే అంటూ తెలుగులో ఓ మంచి పాట ఉంది కదా..! ఇప్పుడది చేసి చూపిస్తున్నారు శ్రీలీల. ఓ వైపు సినిమాలు చేస్తూనే.. మరో వైపు ఫొటో షూట్స్ కూడా చేసుకుంటూ మళ్లీ బిజీ అవ్వాలని చూస్తున్నారు ఈ బ్యూటీ. దశ తిరిగే వరకు..  ఫొటో షూట్స్‌తో కాలం గడిపేయాలని ఫిక్స్ అయ్యింది శ్రీలీల. తాజాగా శారీ ఫొటో షూట్‌తో పిచ్చెక్కించారు ఈ భామ. టైమ్ ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా.. అందుకే గతేడాది వరకు ఖాళీ లేకుండా ఉన్న శ్రీలీల.. ఇప్పుడు బాగా ఖాళీ అయిపోయారు. ప్రస్తుతానికి ఆమె చేతిలో రెండు సినిమాలున్నాయి. నితిన్ రాబిన్ హుడ్‌తో పాటు రవితేజ 75వ సినిమాలో నటిస్తున్నారు శ్రీలీల. ఈ ఇద్దరితోనూ రెండోసారి జోడీ కడుతోంది ఈ భామ. ఖాళీ టైమ్‌ను సినిమాలతో పాటు ఫొటోషూట్స్‌కు యూజ్ చేసుకుంటున్నారు. పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా మొదలవ్వడానికి ఇంకా టైమ్ ఉంది. విజయ్ దేవరకొండ సినిమా నుంచి తప్పకున్నారు ఈ బ్యూటీ. అందుకే నితిన్, రవితేజ సినిమాలపైనే శ్రీలీల కెరీర్ ఆధారపడి ఉందిప్పుడు. ఈ గ్యాప్‌లో కోలీవుడ్‌పై కూడా కన్నేస్తున్నారు శ్రీలీల. అజిత్ సినిమాలో ఈమె పేరు పరిశీలిస్తున్నారు. మరోవైపు విజయ్‌తో కూడా శ్రీలీల నటించబోతున్నారని తెలుస్తుంది. రెండేళ్లుగా బ్రేక్ లేకుండా పని చేస్తున్న శ్రీలీల.. ఇప్పుడు దొరికిన కాస్త ఖాళీ టైమ్ ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా ఈమె శారీ ఫొటో షూట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. చీరకట్టులో అమ్మడు మతులు చెడగొడుతోంది. మరోవైపు హిందీలోనూ శ్రీలీలకు ఆఫర్స్ వస్తున్నాయి. అక్కడ రెండు సినిమాలు సైన్ చేశారు ఈ బ్యూటీ. మొత్తానికి అన్ని ఇండస్ట్రీలు కవర్ చేస్తున్నారు ఈ ముద్దుగుమ్మ.

మన చౌరాస్తా
Telugu News
Channel
epaper.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way